



# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in Follow us on:



హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసారమవుతున్న " న్యూస్ తెలంగాణ " నందు పనిచేయుటకు జిల్లాల వారీగా నియోజకవర్గాల వారీగా అర్హత, అనుభవం ఉన్న రిపోర్టర్లు కావలెను

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత

ఆశక్తి కలవారు సంప్రదించగలరు

ఇంటర్వ్యూలు జరుగుచున్నవి

News తెలంగాణ TV న్యూస్ తెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక

H.O. : 2-3-720/1/A/5, 3rd Floor, Zinda Tilismath Road, Ganga nagar, Amber Pet, Hyderabad-500013

: 9063286369,7993110686,



సంపుటి : 7 సంచిక :239 గురువారం 17 అక్టోబర్ 2024 ఎడిటర్ : సాయి మనోహర్ పేజీలు : 10 వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.


# పబ్లిక్‌గానే... వసూళ్లు.




- రిజిస్ట్రేషన్ శాఖ .. రోత పుట్టిస్తున్న శాఖ
- ముక్కు పిండి వసూలు చేస్తున్న వైనం
- డాక్యుమెంట్ రైటర్ల చేతిలో సబ్ రిజిస్టర్
- వసూళ్లకు అడ్డగా మారిన బాలనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం
- ( పూర్తి ఆదారాలతో "న్యూస్ తెలంగాణ దినపత్రిక" లో వరుస సంచలనాత్మక కథనాలు )

**న్యూస్ తెలంగాణ ఎడిటర్ ప్రత్యేక కథనం :** రిజిస్ట్రేషన్ శాఖ రోత పుట్టించే శాఖగా తయారైంది. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లదే హవా వారు ఎంత చోబితే అంత నాదల్సిందే కాదు అని నేరుగా వెళితే అంతే గతి ఆ పని కాదు కథ ఏ పని కోడా అవ్వకుండా చెయ్యడమే అధికారులు తీరు. వివరాల్లోకెళ్తే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వసూళ్లకు అడ్డాగా మారింది. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు తిలా పాపం తలా పిడికెడు అనేలా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకునే వారికి ఒక రేటు, పంచ కట్టు అమాయకులకు ఒక రెటు లా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకొని ఎవరైనా కార్యాలయానికి వస్తే ఆ కార్యాలయ సిబ్బంది చేసే మర్యాదలు చూస్తే మతి పోవాల్సిందే. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లు పెట్టిన రేటు కే కట్టుబడి వుండాల్సిందే. డాక్యుమెంట్ రైటర్లు నుంచి ఒక డాక్యుమెంట్ సబ్ రిజిస్ట్రార్ చేతికి చేరింది అంటే ఆ డాక్యుమెంట్ వాస్తవమా? కదా? అనేది కోడా చూడరు ఫటా ఫట్ పని జరిగిపోతుంది.

## డబ్బు వసూళ్ల కోసమే హైడ్రా..

- పేదల ఇళ్లు కూల్చి.. బిల్డర్లను భయపెడుతున్నారు..
- రేవంత్‌రెడ్డిది అసమర్థ పాలన
- మూసీ సుందరీకరణ వెనుక భారీ స్కాం
- పేదలకు మద్దతుగా బీఆర్ఎస్ పర్యటనలు
- 80 వేల కోట్లు ఏమయ్యాయ్?: కేటీఆర్





## యూట్యూబ్ చానళ్లకు కేటీఆర్ పైసలు: షబ్బీర్ అలీ

కొన్ని యూట్యూబ్ చానళ్లకు కేటీఆర్ పైసలు వెదజల్లి హైడ్రా, మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. ఎంఐఎం పార్టీకి మోదీ మద్దతు ఉందని, అందుకే ఔరంగాబాద్‌లో ఆ పార్టీ నేత ర్యాలీకి రెడ్ కార్పెట్ పరిచారని అన్నారు. గురుకులాల భవనాలకు తాళాలు వేయడం రాజ్యాంగ విరుద్ధమని, అలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులలో బీఆర్ఎసలో ప్రతిపక్ష నేత ఎవరని ప్రశ్నించారు.

## పాత అప్పులు, వడ్డీలకే రూ.56,440 కోట్లు కట్టాం

- మేము వచ్చాక చేసిన అప్పులు రూ.49,618 కోట్లు
- కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్
- వడ్డీలు చెల్లించేందుకే కొత్త అప్పులు
- ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేంతో కొట్టాలి: మంత్రి సీతక్క



హైదరాబాద్, అక్టోబరు 16 : గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి వడ్డీలు/అసలుకే ఇప్పటిదాకా రూ.56,440కోట్లు కట్టామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా...? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అని 'ఎక్స్' వేదికగా కేటీఆర్ అడిగిన ప్రశ్నకు

# పబ్లిక్ గానే వసూళ్లు

**( పూర్తి ఆదారాలతో "న్యూస్ తెలంగాణ దినపత్రిక" లో వరుస సంచలనాత్మక కథనాలు )**







**న్యూస్ తెలంగాణ ఎడిటర్ ప్రత్యేక కథనం :** రిజిస్ట్రేషన్ శాఖ రోత పుట్టించే శాఖగా తయారైంది. అక్కడ అంతా డాక్యుమెంట్ రైట్లర్లదే హవా వారు ఎంత చోబితే అంత నాదల్సిందే కాదు అని నేరుగా వెళితే అంతే గతి ఆ పని కాదు కథ ఏ పని కోడా అవ్వకుండా చెయ్యడమే అధికారులు తీరు. వివరాల్లోకెళ్తే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలనగర్ సబ్ రిజిస్టార్ కార్యాలయం వసూళ్లకు అడ్డాగా మారింది. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు తిలా పాపం తలా పిడికెడు అనేలా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకునే వారికి ఒక రేటు, పంచ కట్టు అమాయకులకు ఒక రెటు లా వ్యవహరిస్తున్నారు. సూటు బూటు వేసుకొని ఎవరైనా కార్యాలయానికి వస్తే ఆ కార్యాలయ సిబ్బంది చేసే మర్యాదలు చూస్తే మతి పోవాల్సిందే. అక్కడ అంతా డాక్యుమెంట్ రైటర్లు పెట్టిన రేటు కే కట్టుబడి వుండాల్సిందే. డాక్యుమెంట్ రైటర్లు నుంచి ఒక డాక్యుమెంట్ సబ్ రిజిస్ట్రార్ చేతికి చేరింది అంటే ఆ డాక్యుమెంట్ వాస్తవమా? కదా? అనేది కోడా చూడరు ఫటా ఫట్ పని జరిగిపోతుంది. కార్యాలయం మాటున దుకాణాల తో కల కల లాడుతూ ఆన్లైన్ లొసుగుల తో వివాదం ఉంటే ఓ రేటు లేకుంటే మరో రేటు బహిరంగంగానే ఫిక్స్ చేసుకుంటూ పని చేస్తుంటారు. ఇదంతా ఇలా వుంటే సబ్ రిజిస్ట్రార్ ఓ రూల్ కోడా పెట్టుకున్నారు అని బహిరంగ చర్చించుకోవడం అక్కడ విశేషం. సబ్ రిజిస్టర్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తిప్పలు తప్పవు. కార్యాలయం లో అంతా అవినీతే ? కార్యాలయం సిబ్బంది సైతం భారీగా చేతివాటం చూపించడం అంతా మా ఇష్టం అన్న వ్యవధిలో ఇంత అవినీతి నడుస్తున్న కోడా అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేపడుతున్నారు. ప్రజలు తమ భూ స్థలాన్ని వ్యవస్థలో అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ వున్న సొంత అస్తిని ప్రభుత్వ రాజముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు చేయబడిన ఈ రిజిస్ట్రేషన్ విధానం లో తన భూమి రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ ఈ భూమి నాది అంటూ రిస్జిస్ట్రేషన్ కొరకు వస్తె ఇది లేదు అది లేదు అంటూ చిరాకు పడుతుంటారు. ముడుపులు చెల్లించినట్లయితే ఒకలాగా లేని చో మరోలాగా వ్యవహరించడం ఇక్కడ విశేషం. అది ఏమి తెలవని అభాగ్యులు వారి చెప్పే ప్రాసెస్ తెలవదు అంటు మబ్బు గా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబంధించిన పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చేమటలు పెట్టిస్తారు. నిస్సహాయత లో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలు గా కూర్చో పెట్టుకొని పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు. రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తిస్తారో. రిజిస్ట్రేషన్ శాఖకి రోత పుట్టిస్తున్నారని, ప్రభుత్వానికి తలంపులు తెచ్చేలా ఈ బాలనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వసూళ్లు దందా ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# రేషన్‌కు 24 లక్షల టన్నుల సన్న బియ్యం!



హైదరాబాద్, అక్టోబరు 16 వచ్చే జనవరి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని భా విస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... తగినంత ధాన్యం సేకరించడంపై దృష్టి సారించింది. ఈ వానాకాలం సీజన్‌లో ఉత్పత్తి అయిన ధాన్యంతోనే ఏడాది కి సరిపడా బియ్యం నిల్వలు సిద్ధం చేసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎన్ని టన్నుల బియ్యం కావాలి? ఎంత ధాన్యం సేకరించాలి? అనే అంశాలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా 2లక్షల టన్నుల చొప్పున ఏడాదికి 24 లక్షల టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ లెక్కన మొత్తం 36లక్షల టన్నుల సన్న ధాన్యం సేకరించాల్సి ఉంటుంది. ప్రస్తుత వానాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 143 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనాలు ఉన్నాయి. ఇందులో 80 లక్షల టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు 45 లక్షల టన్నుల సన్న ధాన్యం, 35 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం వచ్చే అవకాశం ఉంది. దొడ్డు ధాన్యం ఆడించడం ద్వారా వచ్చే బియ్యాన్ని యథావిధిగా భారత ఆహార సంస్థకు(ఎఫసీఐ)కి అప్పగించాలని, సన్న ధాన్యాన్ని మాత్రం రాష్ట్ర ప్రజల ఆహార అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకంతో కలిసి రూ.2,800 వరకు చెల్లించనుంది. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కలవకుండా వేర్వేరుగా సేకరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. వాస్తవానికి రాష్ట్రంలో ధాన్యం సేకరణ ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతోంది. ఈ నెలాఖరునాటికి వరి కోతలు, ధాన్యం సేకరణ పుంజుకోనున్నాయి. నవంబరు, డిసెంబరు నెలల్లో సేకరణ ప్రక్రియ జోరుగా సాగనుంది. అయితే, మార్కెట్ ధర బాగుంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సన్న ధాన్యం తక్కువగా వస్తుందని, లేదంటే ఎక్కువగా వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా 45 లక్షల టన్నులకు అటుఇటుగా సన్నధాన్యం వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే, సన్న బియ్యం పంపిణీకి 36లక్షల టన్నులు సరిపోయే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందీ ఉండదని చెబుతున్నారు. ఈ ప్రక్రియలో భారత ఆహార సంస్థ నిబంధనలనే మిల్లర్లకు వర్తింపజేయనున్నారు. వంద కిలోల ధాన్యం మిల్లర్లకు అప్పగిస్తే... 67 కిలోల బియ్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంటుంది.ఆ లెక్క ప్రకారం 36 లక్షల టన్నుల ధాన్యాన్ని ఆడిస్తే.. 24 లక్షల టన్నుల బియ్యం వస్తాయని, ఏడాది కోటాకు ఈ బియ్యం సరిపోతాయని ప్రణాళికలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ముడి బియ్యం ఉత్పత్తి చేసే రైస్ మిల్లులు 2 వేలకు పైచిలుకు ఉన్నాయి. ఇందులో పాత బకాయిలున్న మిల్లులను వదిలేసి... మిగిలిన వాటికి ధాన్యం కేటాయింపులు చేయనున్నారు. రెండు (నవంబరు, డిసెంబరు) నెలల్లో ధాన్యం సేకరణ, మిల్లర్లకు అప్పగింత, 67 శాతం లెక్కన బియ్యం తిరిగి తీసుకునే ప్రక్రియ మొత్తం పూర్తి చేసేలా పౌరసరఫరాల శాఖ ప్రణాళిక రూపొందించింది. యాసంగి సీజన్‌పై ఆధారపడకుండా... ఏడాదికి సరిపడా బియ్యం సేకరణ ఈ వానాకాలం ధాన్యంతోనే పూర్తయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# అతివేగంతో అంతులేని విషాదం!

శివ్వంపేట/నర్సాపూర్, అక్టోబరు 16 బంధువుల ఇంట్లో అమ్మవారి పండుగ జరుపుకుని ఆనందంగా ఇంటికి తిరుగు ప్రయాణమైన ఓ కుటుంబం కథ విషాదాంతమైంది. అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి ఎగిరి చెట్టును ఢీకొట్టి ఆపై వాగులోకి దూసుకెళ్లిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. మెదక్ జిల్లాలో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జిల్లాలోని శివ్వంపేట మండలం తాళ్లపల్లితండాకు చెందిన దనావత్ శివరామ్(55), దనావత్ దుర్గి (45) దంపతులు, జగ్యతండాకు చెందిన మాలోత్ అనిత(30) ఆమె కుమార్తెలు మాలోత్ బిందు(14), మాలోత్ శ్రావణి(12), బీమ్లాతండాకు చెందిన గుగ్లోత్ శాంతి(38) ఆమె కుమార్తె గుగ్లోత్ మమత(16) ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి సంబంధించి తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శివరామ్ దంపతులు తమ కుమార్తెలు శాంతి, అనిత, మనుమరాళ్లు బిందు, శ్రావణి, మమత, శాంతి భర్త నాన్‌సింగ్‌తో కలిసి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సీతారాంపల్లితండాలోని బంధువుల ఇంటికి మంగళవారం కారులో వెళ్లారు. అక్కడ ఎల్లమ్మ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని బుధవారం స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మరో అరగంటలో ఇంటికి చేరతారనగా బుధవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి చౌరస్తా నుంచి వెల్దుర్తి వెళ్లే రోడ్డులో ఉసిరికపల్లి సమీపంలో అదుపు తప్పి మన్నెనోని వాగు వద్ద చెట్టును బలంగా ఢీకొట్టి ఆపై వాగులోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రహదారి విస్తరణ పనులు జరుగుతుండగా అతి వేగం వల్ల కారు అదుపు తప్పింది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అవ్వగా.. డ్రైవింగ్ సీటులో ఉన్న నాన్‌సింగ్ మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన నాన్‌సింగ్‌ను తొలుత బయటికి తీశారు. అనంతరం కారులో చిక్కుకున్న మృతదేహాలను స్థానికులు, పోలీసులు వెలికి తీశారు. కాగా, ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాదం వివరాలను తెలుసుకున్నారు.



## బతుకమ్మరోజు ఆడబిడ్డలకు
# ఒక్కచీరా ఇవ్వలేదు

### కాంగ్రెస్ మార్పు అంటే ఇదేనా?: హరీశ్ రావు

హైదరాబాద్, అక్టోబరు 16 "కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బతుకమ్మరోజు రెండుచీరలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు ఒక్క చీరకూడా ఇవ్వలేదు. దసరా పండుగకు రాష్ట్రంలోని అక్కా చెల్లెళ్లను ప్రభుత్వం నిరాశపరిచింది" అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ తెస్తానన్న మార్పు ఇదేనా? ఉన్న పథకాలు బంద్ పెట్టడమేనా..? అని ప్రశ్నించారు.తాము అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.15వేలిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ వానాకాలం పంటకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ముదిరాజ్‌లు, గంగపుత్రుల ఉపాధి దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్(అర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్చడంతో ప్రజలపై రూ.20వేల కోట్ల భారం పడనుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరులు, ముఖ్యుల స్వార్థ ప్రయోజనాల కోసమే ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు.

# పాత అప్పులు, వడ్డీలకే రూ.56,440 కోట్లు కట్టాం

హైదరాబాద్, అక్టోబరు 16 : గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి వడ్డీలు/అసలుకే ఇప్పటిదాకా రూ.56,440కోట్లు కట్టామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా...? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అని 'ఎక్స్' వేదికగా కేటీఆర్ అడిగిన ప్రశ్నకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 2023 డిసెంబరు నుంచి ఈనెల 15వ తేదీ దాకా రూ.49,618 కోట్ల అప్పులు చేశామని, ఇందులో మూలధన వ్యయం కింద రూ.21,881 కోట్లు వెచ్చించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అమలు చేసిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, ఎల్పీజీ సబ్సిడీ, మహాలక్ష్మి, గృహజ్యోతి(200 యూనిట్ల దాకా ఉచిత కరెంట్), విద్యుత్ సబ్సిడీ, రైస్ సబ్సిడీ, ఉపకార వేతనాలు, ఆర్టీసీతో పాటు కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ వంటి పథకాలకు రూ.54,346 కోట్లు వెచ్చించామని వెల్లడించారు.

# డబ్బు వసూళ్ల కోసమే హైడ్రా..

హైదరాబాద్, అక్టోబరు 16 : పేదల ఇళ్లుకూల్చి.. బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టి డబ్బు వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రా తెచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పేదలకు తాము అండగా ఉంటామని, క్షేత్రస్థాయిలో పర్యటించి.. బస్తీలు, కాలనీల్లోని వారి భరోసా కల్పిస్తామన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హైదరాబాద్‌కు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'అక్రమ నిర్మాణమైతే.. నా ఫాంహౌసను కూల్చేయండి.. ఉన్నవాళ్ల ఇళ్లను కూల్చండి.. తప్ప.. హైడ్రా పేరుతో పేదల ఇళ్లుకూల్చి వారిని రోడ్డుపాలు చేయొద్దు' అని అన్నారు.రాష్ట్రం దివాలా తీసిందని ప్రచారం చేస్తూ.. తెలంగాణ పట్ల అందరూ నమ్మకం కోల్పోయేలా.. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దిక్కుమాలిన పాలనవల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. లక్షన్నర కోట్లతో చేపడుతున్న మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉందని, దానికోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. నగరంలో చాలాచోట్ల కాంగ్రెస్ హయాంలో అనుమతులిచ్చి.. ఇప్పుడు కూల్చుతున్నారని డిప్యూటీ సీఎం భట్టికి తెలియదా? అని ప్రశ్నించారు.

# విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి : మంత్రి సీతక్క

**- మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం**



ఆసిఫాబాద్/ ఆసిఫాబాద్‌రూరల్, రాష్ట్రంలో విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి సీతక్క అన్నారు. జిల్లా పర్య టనలో భాగంగా బుధవారం జిల్లాకేంద్రంతోపాటు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుండిగ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పదవతరగతి అప్‌గ్రేడ్‌చేసిన పాఠశాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాలన్నారు. గుండి వంతెన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గుండి నుంచి ఖనర్‌గాం వరకు రహదారి నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని మాజీఎంపీటీసీ రవిందర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఇందిర మహిళ శక్తి క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్యఆరోగ్యశాఖ మంత్రి, వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి దృష్టికితీసుకువెళ్లి పరిష్కరిస్తామ న్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దండె విఠల్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్ల, డీసీసీఅధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, టీపీసీసీ కార్యదర్శి సత్తు మల్లేష్, పీఏసీఎస్‌చైర్మన్ అలీబీన్అహ్మద్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మాజీమార్కెట్ కమిటీచైర్మన్ గాదవేణి మల్లేష్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చరణ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు అబ్దుల్లా, మునీర్, షెండె దత్తు, చిట్ల నారయణ, అసద్, సలీం, కలీం, గోపాల్‌నాయక్, వసంత్‌రావు, దీపక్, శ్యాం, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మరబోయిన రవి యాదవ్...



శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (న్యూస్ తెలంగాణ):-

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పాపిరెడ్డి కాలనీలో నివసించే బీఆర్ఎస్ కార్యకర్త తన తల్లిని కోల్పోయి దుఃఖంలో ఉన్నారు కొన్ని రోజుల నుండి ఎటువంటి పనికి పోకుండా ఇంట్లో బాధపడుతూ ఉన్నాడు.తన కార్యకర్త దుఃఖంలో ఉన్నాడని తెలుసుకొని వాళ్లకి అండగా మన బీ ఆర్ ఎస్ సీనియర్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముందుకొచ్చి తనకి తోచినంత ఆర్థిక సాయం అందించారు.మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఒక అన్నలా అనుకోని మీకు ఎప్పుడు ఏ సాయం కావాలిఅన్న ఈ రవి యాదవ్ ఆఫీస్ తలుపులు తెరిచే ఉంటాయని నన్ను ఎప్పుడైనా కలవచ్చు నాకు తోచిన సాయం చేస్తానని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో సాయి నందన్ ముదిరాజ్,బీఆర్ఎస్ కార్యకర్తలు, పాపిరెడ్డి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నస్రుల్లాబాద్ అక్టోబర్ 16 (న్యూస్ తెలంగాణ ) నస్రుల్లాబాద్ మండల పరిధిలో మైలారం గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వానాకాలం పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం ధాన్యానికి క్వింటల్ కు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలని. అన్నారు. రైతులు దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోకూడదని ప్రభుత్వం ఏ గ్రేట్ ధాన్యానికి 2320 రూపాయలు కామన్ గ్రేడ్ - 2300 / రూపాయలకు కొనుగోలు చేస్తుందని. రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా తేమ 17% లోపు ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకోవచ్చు ప్రభుత్వ మద్దతు ధరకు పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో నరేందర్ సొసైటీ డైరెక్టర్లు రైతులు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివాంజనేయ ఆలయ మహిళా కమిటీ ఎన్నిక నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి,కొత్త కిషోర్ గౌడ్




మేడిపల్లి అక్టోబర్ 16( న్యూస్ తెలంగాణ)

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నూతన మహిళా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు నూతన మహిళా కమిటీ సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో మహిళలు ప్రధాన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నూతన మహిళా కమిటీ చైర్మన్ దొంతిరి రాధిక, వైస్ చైర్మన్ దుగ్యాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కావడపు మాధవి,కోశాధికారి గుణగంటి మంజుల,సహ కోశాధికారి పల్లె స్వప్న,సలహాదారులు గడ్డం చంద్రకళ,గంటోజు అమృత,సింగిరెడ్డి గీత, సింగిరెడ్డి హారిక,పామనుగుల్ల శ్వేత,మహిళలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న నరసింహ రెడ్డి నల్లమోతు అంగడాల

ఖమ్మం బ్యూరో(న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16



బుదవారం పుచ్చకాయల గణేష్ పెళ్లి వేడుకల్లో కార్యక్రమంలో పాల్గొన్న కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య అంగడాల నరేష్ పాల్గొన్నారు

# ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ పి.జి. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి పరిష్కరించాలి.
- కళాశాలల బంద్ తో పేద విద్యార్థుల చదువులు నష్టం.
- తక్షణమే ఫీజులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం.
- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్.



రాజన్న సిరిసిల్ల//న్యూస్ తెలంగాణ

రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ....ప్రభుత్వం ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని, కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు సాత్విక్, రాహుల్ ,సాయి భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభ లను జయప్రదం చెయాలి





కోరుట్ల (న్యూస్ తెలంగాణ )అక్టోబర్16:

జగిత్యాల జిల్లాలోని బీడీ పరిశ్రమలలో వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంక్షేమం కోసం హక్కుల కోసం నిరంతరం పోరాడే కార్మిక సంఘ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలోని కామ్రేడ్ సిలివేరి ప్రభాకర్ భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 1963 లో ఏఐటీయూసీ కి అనుబంధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీడీ కార్మిక సంఘాన్ని సి ప్రభాకర్ మరియు తన అనుచరులు కడకుంట్ల గంగారం మహబూబ్ అలీ కొక్కుల బుచ్చమ్మ త్వరగా నరసమ్మ గూడూరి గంగారం మార్గం రాజలింగం భోగ వెంకటి తదితర నేతలతో కార్మికుల ఐక్యపరిచి సంఘాన్ని ఏర్పాటు చేసి పల్లె నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి కార్మికుల కొరకు అనేక హక్కులు సాధించ టానికి అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు ప్రధానంగా బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం బోనస్ జాతీయ పండుగ ఆదివారాల పండుగ సెలవుల కూలితోపాటు ప్రతి ఏప్రిల్ నెలలో కరువు భత్యం పెంపుదల రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన వేతన అగ్రిమెంట్ కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో బీడీ యజమానులతో అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర బీడీ కార్మిక సంఘానికి ఉందన్నారు అలాగే 1995లో కార్మికులకు పెన్షన్ చట్టం కూడా తెప్పించిన ఘనత పోరాట ఫలితమే అన్నారు ఈ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత బీడీ పరిశ్రమపై ఆధారపడ్డటువంటి బీడీ కార్మికులు ఎంతోమంది ఉపాధి పొందుతున్నారన్నారు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు బీడీ రంగంలో పనిచేసే అన్ని వర్గాల కార్మికులకు కనీస వేతన జీవో ఇప్పటికే అమలు లేదన్నారు నెలలో 20 రోజుల పనిని కల్పించవలసి ఉండగా కొన్ని కంపెనీలు పది రోజుల పని దినమే ఇస్తున్నారని దీని వాళ్ళ ఆర్థికంగా కార్మికులు నష్టపోతున్నారన్నారు బీడీ పరిశ్రమపై అనేక అంచల్ విధిస్తూ బీడీ కట్టలపై డేంజర్ గుర్తులు ముద్దించాలని కేంద్రం ఆంక్షలు విధించింది అన్నారు బీడీ అమ్మకాలపై కొనుగోలపై కూడా జిఎస్టి పెంచి పరిశ్రమను పెంచకుండా నిర్వీరం చేస్తుందన్నారు బీడీ సంక్షేమ ఆస్పత్రిలో తగిన నిధులు కేటాయించకుండా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు కేంద్రంలోని ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఈపీఎఫ్ఓ సంస్థల ట్రస్ట్ బోర్డ్ కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇస్తామని గత పది సంవత్సరాల నుండి అమలు చేయడం లేదన్నారు అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీ మేరకు జీవన భృతి కార్మికులకు 2000 నుండి 4000 రూపాయలకు పెంచుతామన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన పేదవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని అలాగే స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన హామీని సంవత్సరమైనా అమలు చేయలేదని అన్నారు ఈ సమస్యలన్నిటి పైన బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈనెల 26న జిల్లాలోని మల్యాల మండల కేంద్రంలో ర్యాలీ బహిరంగ సభ చేపట్టి కార్మికుల సమస్యలు పరిష్కారం చేపట్టాలని మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నేత మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి,ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భోగ గోవర్ధన్ పాల్గొంటారని తెలిపారు ముందుగా బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కుల శాంత ఉపాధ్యక్షులు చిన్న విశ్వనాథం కార్యదర్శి ఎండి ముక్రం మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి మౌలానా ఎన్నం రాదా వడ్ల భాగమ్మ ఎన్నం రాజగంగు ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు

# గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్....

శేరిలింగంపల్లి,అక్టోబర్ 16(న్యూస్ తెలంగాణ):-

శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్,బాపునగర్ లలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముబారక్ వేడుకలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ పాల్గొన్నారు.ముస్లిం సోదరులు వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అనిరుధ్ యాదావ్ మాట్లాడుతూ,మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని,అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని, ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవం ను భక్తి శ్రద్ధలతో,శాంతి యుతంగా జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గఫ్ఫర్, అజీమ్,సాయి,ముంతాజ్ బేగం,ముజఫర్, మొయిన్,మొయిస్,అజర్,రెహానా బేగం, షాదిక్, ముక్రమ్,ఆసిఫ్,అస్లాం,జుబేర్,ఖదీర్, అజర్,సల్మాన్,ఇజాజ్,సోహిల్,వసీమ్,ఇజాం,సమీర్,ముబీన్,కరీం,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రులకు శంకుస్థాపనల మీద ఉన్న దృష్టి వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించాలని దృష్టి లేదు నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి...

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

వరద బాధితులకు నష్టపరియం అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది నూనె శశిధర్ సిపిఐ జిల్లా నాయకులు..

మున్నేరు వరద బాధితులను ఆదుకోవడంలో ముగ్గురు మంత్రుల నిర్లక్ష్య వైఖరి . బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ.

గత నెల ఒకటో తేదీన కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు ఉప్పొంగింది వరద ముంపుకు వేలాది ఇల్లు నీటమునిగాయి ఇండ్లలోని అనేక వస్తువులు ఇల్లు దెబ్బతిన్నాయి సర్వం కోల్పోయిన ప్రజలకు కట్టుబట్టలే మిగిలాయి ఆ ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 16,500 ఇంకా వందల మందికి బ్యాంక్ అకౌంట్ లో పడటం లేదు తీవ్రంగా దెబ్బతిన్న ఇళ్లకు పూర్తిగా నష్టపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వేస్తున్నాయి వరదముంపు బాధితులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ రావు టి బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ అన్నారు.బుదవారం. ఖమ్మం అర్బన్. రూరల్ తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ సంఖ్యలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజులు పైన గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు బ్యాంక్ అకౌంట్లో ఇంకా వందలాదిమందికి 16,500 వేయలేదని మరోవైపు పూర్తిగా దెబ్బతిని ఇల్లులు కూలిపోయి కాంపౌండ్ వాల్ కూలిపోయి ఇంట్లోనే సర్వం వస్తువులు మున్నేరులో కొట్టబోయిన బాధితుల లిస్టు తయారు చేయకుండా వారికి ఆర్థిక సహకారం అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ బాధితులకు 3 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు జిల్లాలోని ఉన్న ముగ్గురు మంత్రులు వివిధ శంకుస్థాపన కార్యక్రమాలతో. సమీక్ష సమావేశాలతో రోజులు గడుపుతున్నప్పటికీ వరద బాధితులని పట్టించుకోవడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని వెంటనే వరద బాధితుల పరిస్థితులపై వారి బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు పడే విషయంపై సమీక్షలు కూడా నిర్వహించాలని అధికారులను అప్రమత్తం చేయాలని వరద ముంపు గురైనటువంటి ప్రతి ఒక్కరికి సహకారం అందించాలని ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ప్రత్యేకమైన అధికారులను కౌంటర్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లాలో నీట మునిగిన రైతుల పొలాలకు నష్టపరిహారం రైతులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా





నాయకులు వై విక్రం యర్రా శ్రీనివాసరావు భూక్య శ్రీనివాసరావు నంద్ర ప్రసాద్ దొంగల తిరుపతిరావు పిన్నింటి రమ్య కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు బండారు యాకయ్య ఎస్కే ఇమామ్ ఎస్ కే సైదులు శీలం వీరబాబు. ఎస్ కే బాబు ఎస్కే అమీనా తమ్మినేని రంగారావు రంగు హనుమంత చారి సారంగి పాపారావు టిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు రుద్ర గాని శ్రీదేవి రామ్మోహన్రావు కొప్పెర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మంచి అనేది గ్రహించండి చెడు అనేది వదిలేయండిలికల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి




అక్టోబర్ 16 న్యూస్ తెలంగాణ ప్రతినిధి

సైబర్ క్రైమ్ ఉచ్చులో పడకండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

కల్వకుర్తి సీఐ నాగార్జునకల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు. జడ్జి మేడం శ్రీదేవి. సీఐ.నాగార్జున మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని బస్తీ కాలనీ లోని నిరుపేద విద్యార్థులకు బాగు చేయాలని వారికి భరోసా ఇవ్వాలి అనే ఉద్దేశంతోయూత్ ఫర్ సేవా మీకు మంచి బ్యాక్స్ నోట్ బుక్స్ ఉచితంగా ఇస్తున్నారని బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచిని గ్రహించి చెడును వదిలేయాలని ఈమధ్య ఇంటర్నెట్ కి బాగా అలవాటు పడి లేనిపోని వాటికి అలవాటు పడి సైబర్ క్రైమ్ వలలో అంటే మీకు ఫ్రీగా లక్ష రూపాయలు వస్తున్నాయని లింకు వస్తే అలాంటి మోసపూరిత లింకులను ఓపెన్ చేయడం వల్ల వెంటనే మీ మనీ పోతుందని అప్పుడు పోలీసువారి వద్దకు వస్తారని పోలీసు వారు కూడాఎంతమందినిపట్టుకుంటారని చాలా సైబర్ క్రైమ్ అవుతున్నాయని వాటికి దూరంగా ఉండాలని. డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దన వారు కోరారు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినయూత్ ఫర్ సేవా సభ్యులకు జడ్జి శ్రీదేవి. సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ చంద్రశేఖర్ బాబీ దేవ్ సత్యనారాయణ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

**-విద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.**

**-ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**

న్యూస్ తెలంగాణ,రామగుండం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతులు లేని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలలకు అనుమతులు లేకున్నా,రంగు రంగుల కరపత్రాలతో,హంగు ఆర్భాటాలతో,ఆకర్షించే విధంగా,లేనివి ఉన్నట్టుగా చూపిస్తూ,మా పాఠశాలలో చేరితే ఫీజులో రాయితీ కల్పిస్తామని,మాయ మాటలు చెప్పి,చేరిన తర్వాత మొత్తం ఫీజు కట్టాలంటూ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ,మోసం చేస్తున్నారని ఆయన అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలకు ప్రభుత్వం నుండి



అనుమతులు ఉన్నాయా! లేవా! అని తెలుసుకొని చేర్పించాలని ఆయన అన్నారు.ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న, ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు గొడిసెల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై కిషన్ రెడ్డి వాఖ్యలు హాస్యాస్పదం

**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16



రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన అంటూ వరంగల్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన తీరును ఆయన ఖండించారు. ప్రజాపాలన క్రేజ్ ను జీర్ణించుకోలేక కిషన్ రెడ్డి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని స్పష్టం చేశారు. విభజన హామీలను పక్కన పెట్టీ, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు అన్యాయం చేసినప్పుడు నోరు విప్పని కిషన్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ చురకలంటించారు.

# దశ దిన కర్మలు పాల్గొని నివాళులర్పించిన మువ్వా



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

కల్లూరు మాజీ ఎంపీపీ విజయలక్ష్మి భర్త వలసలా నరసింహారావు దశ దిన కర్మలు పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన. టీ జి ఐ డి సీ చైర్మన్ మువ్వా విజయబాబు ,కాటేపల్లి కిరణ్ మరియు మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్ధులకు బ్యాగులు నోట్ బుక్స్ అందజేత యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆశ్రీప్



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

ఖమ్మం నియోజకవర్గంబుదవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,అయన తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆదేశాల మేరకు.జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అశ్రీప్ ఆధ్వర్యంలో స్థానిక జలగంనగర్ లోని మైనారిటీ పాఠశాలలో ఇటీవల వరదల కారణంగా సర్వం కోల్పోయిన 400 వందల మంది విద్యార్థులకు బ్యాగులు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాగ్రెస్ నాయకులు యశ్వంత్ వర్ధన్,ఆకాశ్ నాయుడు,అధ్యాపక బృందంతో పాటు ఇతర యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలోని బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్క కు ధన్యవాదాలు తెలిపిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల (న్యూస్ తెలంగాణ) అక్టోబర్16: కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గంలోని బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి సీతాక్కకు ధన్యవాదాలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 14.30 కోట్లతో మంజూరు కాబడినటువంటి కొండ్రికర్ల, మల్లాపూర్ (ఒడ్డెర కాలనీ), పెద్దాపూర్,కోరుట్ల జంబిగద్దే, ఏకిన్ పూర్,సంగెం బ్రిడ్జిలను కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నిలిపివేసిందనీ ఈ విషయాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మంత్రి సీతక్క దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళారు.మంత్రీ సితాక్క ఈ బ్రిడ్జిలను నిర్మణానికి జీవో నెం.606 తో నిధులు మంజూరు చేశారునీ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి భరోసాగా నిలిచిన బలుసు మురళీకృష్ణ





ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

ఖమ్మం నగరంలోని సరిత క్లినిక్, నాయి బ్రాహ్మణ కాలనీ లో నివసిస్తున్న శ్రీనివాస చారి కుటుంబానికి కొండంత భరోసాగా నిలిచిన బలుసు మురళీకృష్ణ. శ్రీనివాస చారి తన కూతురి వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్న వేళ బలుసు మురళీకృష్ణ ని కలిసి వారి బాధలు చెప్పుకోవడం జరిగింది బలుసు మురళి కృష్ణ సానుకూలంగా స్పందించి తన కూతురు వివాహానికి ఒక పెద్ద కొడుకుగా వ్యవహరిస్తానని చెప్పారు. శ్రీనివాసచారి కూతురు వివాహానిలో బలుసు మురళీకృష్ణ తన వంతు సహాయంగా పెళ్లికి సంబంధించిన భోజనాలను తన సొంత చెల్లికి ఎలా అయితే చేయిస్తానో అలానే చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి ముందు ముందు అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, మధు, గోపి, కొనపర్తి గోపీనాథ్, భరత్ చౌదరి, అభినవ్, నాని తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బీజెపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

పాలేరు అసెంబ్లీ, ఖమ్మం రూరల్ మండల సభ్యత్వ సమీక్ష సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు బట్టు నాగరాజు ఆద్వర్యంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా సభ్యత్వ ఇన్చార్జి ఎడ్ల అశోక్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహసీల్దార్.



బాన్సువాడ ప్రతినిధి, (న్యూస్ తెలంగాణ ) అక్టోబర్ 16.

బీర్కూర్ మండలంలో బీర్కూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు కిష్టాపూర్, చించెల్లి గ్రామాలలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు తహసీల్దార్ లత ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కొల్లి గాంధీ, కార్యదర్శి విఠల్, ఎం పి పి రఘు,మీయపురం శశికాంత్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై మంత్రికి విన్నపం

**– యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్**

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16



పాలేరు నియోజకవర్గం,కూసుమంచి మండలం,మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ బుదవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం ముఖ్యానాయకుల సమావేశం జరిగింది.ఇందులో భాగంగా ఏదులపూరం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ సమస్యలను పూర్తిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.వెంటనే స్పందించిన మంత్రి కి అలాగే అధికారులకు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట.చిన్న వెంకట్ రెడ్డి,శేష్.రెడ్డి,వెంపటీ.రవి,ఎర్ర.శేఖర్,యా దగిరి,రమేష్,వెంపటీ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## యూనిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆఫీసును ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

ఖమ్మం ఆర్టి ఎ ఆఫీస్ రోడ్డు, నుండి కొత్త మున్సిపాలిటీ రోడ్డు వద్ద యూనిక్ ఫైనాన్స్ సర్వీసెస్ యూజ్డ్ కార్స్ అండ్ కమర్షియల్ వెహికల్స్ ఆల్ టైప్స్ ఆఫ్ లోన్స్ ఆఫీసు నూతనంగాప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నూతన వాహనాలకు, మరియు ఇతర వాహనాలకు ఫైనాన్స్ సౌకర్యం ఇతర ఫైనాన్స్ ఆఫీసుల కంటే దీటుగా, పోటీ తట్టుకోవాలంటే ఆకర్షించే పథకాలను పెట్టడం మంచిదని, తక్కువ వడ్డీతో తక్కువ లాభాలతో వాహనదారులకు ఫైనాన్స్ సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యాలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల వాహనాలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ సౌకర్యం కల్పించబడుతుందని, తాకట్టులో ఉన్న వాటిని విడిపించి ఫైనాన్స్ సౌకర్యం కల్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె పతే మహమ్మద్, అంబటిపూడి సత్యం రాయల ఉపేందర్, సింగం వెంకన్న పుచ్చకాయల వంశీ, తుపాకుల రమేష్ మారిశెట్టి కృష్ణవంశీ, సింగం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు





## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టిన అబ్బగోని అశోక్ గౌడ్



ఆర్మూర్ ప్రతినిధి, న్యూస్ తెలంగాణ, అక్టోబర్ 16 –:

నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ ,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని బీసీ ఉద్యమ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు తమ ఓటును ఆన్లైన్లో కానీ లేదా ఆఫ్లైన్లో కానీ నమోదు చేసుకోవాలని తెలిపారు. 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ ఓటుకు అర్హులని, పట్టభద్రుల ఓటర్ల ఫారం నెంబర్-18 నందు తమ వివరాలు పొందుపరచాలని తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ నందు గల శ్రీ వైష్ణవి అసోసియేషన్ ఆఫ్ కన్సల్టెన్సీ లో కౌంటర్ను ఏర్పాటు చేశామని, పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్స్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు ఉండాలని, చివరి తేదీ నవంబర్ 6 వరకు ఉందని తెలిపారు.

## ఓవర్ లోడ్ తో వెళ్ళుతున్న బూడిద లారిలపైన చర్యలు తిసుకోవాలి

న్యూస్ తెలంగాణ,పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలో ఉన్న పలు ప్రధాన రహదారుల్లో రోజు వందల వాహనాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాటి స్థాయికి మించి ఓవర్ లోడ్ తో (60 నుండి 70 టన్నుల వరకు) ఎన్ టి పీ సి చెరువు నుండి బూడిదను తరలిస్తున్నారు.ఇలా ఓవర్ లోడ్ వలన రోడ్లు గుంతలు ఏర్పడి ప్రమాదలు జరుగుతున్నాయి.తోటి వాహనదారులు, పాదచారులు,బడి పిల్లల యొక్క కళ్ళలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఏ వాహనాలు ఐతే ఓవర్ లోడ్ తో వెళ్తున్నాయో ఆ రోడ్ పక్కనే జిల్లా జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం ఉన్న కూడా సరిగా ఎందుకు పట్టించుకోకపోవడం లేదు, చూసి చూడనట్లు చేయడం పలు అనుమానాలకు దారి తీస్తున్నది.కాబట్టి ఇలా ఓవర్ లోడ్ తో వెళ్ళుతున్న వాహనాల పైన తగు చర్య తీసుకోగలరని జిల్లా రవాణా శాఖ అధికారికి వినతిపత్రం ఇచ్చిన తీన్మార్ మల్లన్న టిం జిల్లా అధ్యక్షుడు గుండావేణ స్వామి వినతి పత్రం అందజేశారు.



## ప్రతి ఒక్కరు బిజేపి సభ్యత్వం తీసుకోవాలి

అక్టోబర్ 16 న్యూస్ తెలంగాణ ప్రతినిధి



**– ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్**

మిడ్జిల్ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మరియు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మిడ్జిల్ మండల కేంద్రానికి సభ్యత నమోదు కార్యక్రమ పరిశీలనకు ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. వారిని మిడ్జిల్ మండల భారతీయ జనతా శాఖ సన్మానించడం వారినీ సన్మానించడం జరిగింది.మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ మెంబర్షిప్ చేసుకోవాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ మెంబర్షిప్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు నరెందర్ ,మహబూబ్నగర్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, మహేందర్, మండల ప్రధాన కార్యదర్శులు వాసు, మండల వైస్ ప్రెసిడెంట్ వేంకట్ రెడ్డీ వివిధ బూత్ అధ్యక్షులు పాల్గోన్నారు.

## చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాపా భూ చక్రం కుతుంబాక తోలుపునూరి

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

బుదవారం. వి.వి. పాలెం గ్రామం లో.. బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుడైన ..మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బానోత్" కీమా " తండ్రి "చందా". దశదినకర్మ జరిగింది."చందా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ యొక్క కార్యక్రమానికి మాజీ ఏఎంసీ డైరెక్టర్ కాపా భూచక్రం. మాజీ ఏఎంసి డైరెక్టర్ కుతుంబాక నరేష్ . గ్రామ శాఖ అధ్యక్షులు మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తోలుపునూరి దానయ్య గౌడ్.. గ్రామ శాఖ కార్యదర్శి వర్దబోయిన కోదండరాములు.మాజీ ఉపసర్పంచ్ బానోతు లాల్ సింగ్.. మండల కార్యదర్శి తేజవత్ రామోజీ.. సీనియర్ నాయకులు కూరాకుల సత్య శీ .. పోతగాని పుల్లయ్య..ఆనంగుల కోటేశ్వరరావు..పరిటాల వెంకన్న..జల్ది ఆనందరావు.. తదితరులు పాల్గొన్నారు.



# ఆరుంగాలలు కష్టపడ్డ రైతు దళారులను నమ్మి మోసపోవద్దు

## - ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

## - రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



బాన్సువాడ ప్రతినిధి(న్యూస్ తెలంగాణ అక్టోబర్ 16 ) ఆరుంగాలలు కష్టపడ్డ రైతు దళారులను నమ్మి మోసపోవద్దు అని ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బుధవారం బీర్కూర్ మండలంలోని బైరాపూర్ సొసైటీ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని, ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, రైతులు గతంలో ఎన్నడు లేనివిధంగా రుణమాఫీ జరిగిందనే సంగతి తెలుసుకోవాలన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని విడతలవారీగా రుణమాఫీ చేసినప్పటికీ, కొంతమంది రైతులకు బ్యాంక్ అకౌంట్, పాస్ బుక్ తేడాల వల్ల కొద్దిగా ఆలస్యమైందని త్వరలోనే ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బోయిని శంకర్ ,సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మెన్ సాయి శ్యామ్ గారు,మాజీ ఎంపీపీ లు రఘు , విజయ్ ప్రకాష్ ,హన్మంత్ రావు, మొగల్గొండ , విజయ్ పటేల్, లక్ష్మయ్య, , యమా రాములు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కొట్టం గంగాధర్, అందె రమేష్,తదితరులు పాల్గొన్నారు

# లంబాడీలకు వెంటనే మంత్రి వర్గంలో చోటు కల్పించాలి: ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ్మా నాయక్ డిమాండ్



మేడిపల్లి అక్టోబర్ 16( న్యూస్ తెలంగాణ) లంబాడీలకు వెంటనే మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల గడిచిన గాని ఇంతవరకు మా లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సరికాదని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో మా లంబాడీలు కీలక పాత్ర పోషించారు, తెలంగాణ రాష్ట్ర మొత్తంలో 12% మంది గిరిజనులు ఉన్నాగాని ఇంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించకపోవడం చాల బాధాకరమని,త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విస్తరించే క్యాబినెట్ లో తప్పకుండా మా లంబాడీలకు వెంటనే మంత్రి పదవి ప్రకటించాలి, ప్రకటించని ఎడల మా లంబాడీలంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ గుణపాఠం చెప్తాం,అలాగే మా హక్కుల కొరకు రాష్ట్రవ్యాప్తంగా తప్పకుండా పోరాటం చేస్తామని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా నాయక్ తెలిపారు.

# ఓబీ కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలి

## -ఎల్ ఎస్ ఎన్ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి

## -కోయగూడెం కేఓసీలో జేఏసీ నాయకులు



టేకులపల్లి అక్టోబర్ 16 (న్యూస్ తెలంగాణ) టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో పనిచేస్తున్న ఎల్ ఎస్ ఎన్ ఓబి కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 5000 బోనస్ చెల్లించాలని రాజకీయ, కార్మిక ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్ రావు, డి ప్రసాద్, భూక్యాదల్సిన్ నాయక్, ధర్మపురి వీర బ్రహ్మాచా రి అన్నారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసి లోని ఓబి కంపెనీ ఆవరణలు బుధవారం కాంట్రాక్ట్ కార్మికులతో మాట్లాడారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించలేదని, ఎల్ ఎస్ ఎన్ కంపెనీని బ్లాక్ లిస్టు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ ఎస్ ఎన్ కంపెనీ సుమారు 350 మంది కార్మికులకు గాను 160 మందికి మాత్రమే బోనసులు ఇచ్చి మిగతా వారికి ఇవ్వకపోవడం లో అంతర్యమేమిటో తెలపాలని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ కార్మికులకు బోనస్ పడలేదని వాపోయా రు. రాష్ట్ర మొత్తం బోనస్ పడిన ఇక్కడ పోరాటాల జేఏసీ పోరాటం చేస్తే పడిందని విమర్శించారు. ఎల్ ఎస్ ఎన్ కంపెనీలో కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని, వారి మానసిక వేదనకు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా వంద మాస్టర్లు ఉన్న ప్రతి కార్మికుడికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక రకాల సమస్యల చిట్ట ఎల్ఎస్ఎన్ కంపెనీపై ఉందని అన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గని నాగేశ్వరరావు, యాకుబ్ షావలి, రామ్ సింగ్, యూనియన్ నాయకులు పాయం వెంకన్న, జరుపుల సుందర్ కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం



ఎల్లారెడ్డిపేట/న్యూస్ తెలంగాణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం అయిన వెంకటాపూర్ లో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్,డి సి ఓ రామకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ సబీరా బేగం,సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి,చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్మి,తాలు పొల్లు లేకుండా కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ -ఎ 2320/- గ్రేడ్ -బి 2300/-పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్,జంగిటి సత్తయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి,సంఘ డైరెక్టర్ దొమ్మాటి నర్సయ్య,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్,ఏఎంసి డైరెక్టర్, పొన్నాల తిరుపతిరెడ్డి, మెండే శ్రీనివాస్,బుచ్చ గౌడ్,ఏనగందుల నర్సింలు,సంఘ సెక్రటరీ కిశోర్ కుమార్,రైతులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16 పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర సభ్యత సహా కన్వీనర్ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి .పాలేరు నియోజకవర్గం కుసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి సభ్యత నమోదు గురించి సమీక్ష సమావేశాలు నిర్వహించి భూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీల ను స్వయంగా కలిసి వారు చేసిన సభ్యత్వన్ని సమీక్షించటం జరిగింది ప్రతి బూతులో 200 మంది సభ్యులతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఫార్మేట్లో పూర్తిచేసి ఈనెల 20వ తారీకు లోపులో పూర్తి చేయాలని వారు చెప్పారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చని కారణంగా తెలంగాణ ప్రజలు అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాలు కాశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో సాధించినటువంటి విజయం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపిందని అందరు కూడా భారతీయ జనతా పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నారని వారు అన్నారు ఖమ్మం జిల్లాలో ఇటీవల సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఇంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా దారుణం అని ఈ జిల్లా ముగ్గురు మంత్రులు ఉతుత్త పర్యటనలు చేస్తున్నారు కానీ ప్రజలకు, రైతులకు, యువతకు, మహిళలకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు ఇవ్వటం లేదని రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇందిరమ్మ కమిటీలు అంటూ మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు కాకుండా ఏకపక్షంగా ప్రభుత్వ పథకాలు ఇప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కేంద్రం నుంచి వచ్చే ప్రతి పథకం కుల మత పార్టీలకు రైతంగా లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతుందని దాన్ని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ రాష్ట్రం ప్రభుత్వానికి ఇక్కడ ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచనలు సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి గుండా ఉపేందర్ రెడ్డి, వేణు, నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి సూర్యపల్లి జ్ఞాన రత్నం గోవిందరావు సూరిబాబు ఖమ్మం రూరల్ ప్రధాన కార్యదర్శి లంకపల్లి సాగర్ జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి బాణ్య నాయక్ మరి కొంతమందిని భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రోళ్లపాడు మత్స్య సహకార సంఘంలో అవకతవకలు లేవు

## -సొసైటీ అధ్యక్షుడు చీమల రామయ్య



టేకులపల్లి అక్టోబర్ 16 న్యూస్ తెలంగాణ టేకులపల్లి మండలంలోని గిరిజన మత్స్య సహకా ర సంఘం బేతంపూడి సంఘంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని సొసైటీ అధ్యక్షుడు చీమల రామయ్య అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని ఫ్రెష్ క్లబ్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు... గిరిజన మత్స్య సహకార సంఘములు బేతంపూడి సంఘంలో నూతనంగా 17 మందిని తీసుకున్నామని వీరు అర్హత పొంది సభ్యత్వం కల్పించామన్నారు. ఇందులో ఉన్న కోడెం బాలకృష్ణ అనే సభ్యుడు మొదటి నుంచి సంఘంలో వివాదాలు చేస్తూ వచ్చాడన్నారు. ఈ ఈ క్రమంలో సంఘం తీర్మానం ప్రకారం బాలకృష్ణను తాత్కాలికంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. గిరిజన మత్స్య సహకార బేతంపూడి సంఘంలో ఎటువంటి తప్పులు చేసిన సంఘం తప్పుకోవడానికి సిద్ధమన్నారు. బాలకృష్ణ తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు చీమల బాబు, డైరెక్టర్ సుధీర్, సొసైటీ సభ్యులు, భూక్య బద్రు, చీమల పాపారావు, శివకృష్ణ, ఈసం వీరబాబు, చీమల భద్రయ్య పాల్గొన్నారు.

# సీఎంఆరెఫ్ చెక్కుల్ని పంపిణీ చేసిన కల్వకుంట్ల సుజిత్ రావు



కోరుట్ల (న్యూస్ తెలంగాణ) అక్టోబర్ 16:టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో బుధవారం ఆయన సీఎం సహాయ నిది చెక్కులను పంపిణీచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సంక్షేమ పథకాల్ని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వంవెనుకంజ వేయదని అన్నారు. అర్హులు అందరికి సీఎం అరెఫ్ చెక్కుల్ని మంజూరు చేయడానికి తన వంతుకృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ములచిన్న రెడ్డి, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సింగరపు అశోక్,కాంగ్రెస్ నాయకులు ఎన్నెడ్ల రాములు,కల్లెడగంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,మిట్టపెల్లి మహేష్,బైండ్ల శ్రీకాంత్,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

# 18న జరిగే రైతు సదస్సును విజయవంతం చేయండి



సి రికొండ ప్రతినిధి అక్టోబర్ 17 ( న్యూస్ తెలంగాణ)

వ్యవసాయ అనుబంధ రంగాలు , వాటి అభివృద్ధి అనే అంశంపై అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నీలం రామచంద్రయ్య భవన్ లో రైతు సదస్సు నిర్వహిస్తున్నామని ఏఐకేఎంఎస్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్క్స్ తెలిపారు.ఈ సందర్భంగా సిరికొండ మండలకేంద్రంలో నీ గడ్కొలు లో ఏర్పాటుచేసిన సమావేశంలో కారల్ మార్క్స్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కిపడుతుందని అన్నారు .వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్న నిధులు అరకొరగా మాత్రమే ఉన్నాయని అన్నారు , పుట్టెడు కష్టాలతో అప్పులు సైతం చేసి పంటలు పండిస్తున్న రైతులకు కనీసం మద్దతు ధరలు రావడంలేదని, స్వామినాథన్ కమిషన్ నివేదికను అమలు పరచాలని వ్యవసాయంతో పాటు గొర్రెలు మేకలు చాపల పెంపకం ధార్లకు తదితర రైతులకు ప్రభుత్వ ప్రోత్సహాలు తగ్గుతున్నాయని వారందరికీ సబ్సిడీతో కూడిన రుణాలు అందించి ఆ రైతులను కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సదస్సు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన నిజామాబాద్ ఎన్ ఆర్ భవన్ లో ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు వీ. కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతారని అన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ,మండల అధ్యక్షులు నిమ్మల భూమేష్,కార్యదర్శి ఎల్లయ్య, సాకలి చిన్న గంగాధర్, మల్కి సంజీవ్, గులామ్ హుస్సేన్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గానికి వంతెనల నిర్మాణ ల కోసం బారీ నిధులు

**సిఎం రేవంత్ రెడ్డి ,మంత్రి సీతక్కల కు కృతజ్ఞతలు తెలిపిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల (న్యూస్ తెలంగాణ) అక్టోబర్ 16:కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో వంతెన నిర్మాణం కోసం 14 కోట్ల 30 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు తెలిపారు బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల విలీన గ్రామమైన ఎకిన్ పూర్ సంగేమ్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం ఒక కోటి 50 లక్షల రూపాయలు ,కోరుట్ల జంబి గద్దె సంగేమ్ మధ్యన మూడు కోట్ల ఎనుబై లక్షల రూపాయలతో హై లెవెల్ వంతెనల నిర్మాణానికి, మెట్టుపల్లి మండలంలోని కొండ్రికర్ల కోనరావుపేట మధ్యలో పెద్దవాగు పై నాలుగు కోట్ల రూపాయలతో హై లెవెల్ వంతెన నిర్మాణానికి ఇదే మండలంలోని పెద్దాపూర్ రామారావు పల్లె మధ్యలో రెండు కోట్ల ఎనుబై లక్షల వ్యయంతో వంతెన నిర్మాణానికి మల్లాపూర్ మండల కేంద్రం నుండి వడ్డెర కాలనీ మధ్యలో రెండు కోట్ల ఇరువై లక్షల వ్యయంతో వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు ఈ నిధులు మంజూరు చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలకు ఈ సందర్భంగా జువ్వడి నరసింగరావు జువ్వాడి కృష్ణారావులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి దుర్గమ్మ

**భక్తి శ్రద్ధలతో దుర్గామాత శోభాయాత్ర.. ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు**







మేడిపల్లి అక్టొబర్ 16( న్యూస్ తెలంగాణ) దసరా మహోత్సవంలో భాగంగా తోమ్మిది రోజులుగా పూజలందుకున్న దుర్గామాత గంగ ఒడికి చేరింది.సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ శ్రీ వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అలంకరించిన వాహనంలో పురవీధుల గుండా భాజా భజంత్రీల నడుమ దుర్గామాతకు మేళతాళాలతో నృత్యాలు, మంగళహారతులతో భక్తులు డీజే సౌండ్స్,బ్యాండు మేళాలకు యువతులు, చిన్నారులు,మహిళలు ఆడిన దాండియా ఆటలు,కోలాట నృత్యాలు చేస్తూ ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి యూత్ అసోసియేషన్ సభ్యులు కుక్కల రాజు, కుక్కల స్వామి,బిక్షపతి, రాజు యాదవ్,బుంగ శివ, సాయి కిరణ్,వాసు,రాజు, దయ్యాల అలివేలు,రాకేష్, జయంతి,పెట్టయ్య,వాసురి చందు,ఆసర్ల కిట్టు,బాలు, మరాటి యశ్వంత్,ఓం కార్, సాయి తేజ,లక్కీ,మని, భాను,నవీన్,ప్రణయ్,సాయి, గౌరి శంకర్,కవిత,శోభారాణి, యాదలక్ష్మి,కీర్తన,లక్ష్మి, రాజమ్మ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట పోలీసుల పనితీరు భేష్

**- జర్నలిస్టులను దుశించిన, దాడులకు పాల్పడ్డ కేసు నమోదు చేస్తాం.**

**- నేరాల సంఖ్య తగ్గింది నేర నిరోధానికి పోలీసుల కృషి.**

**- గంజాయి విక్రయాలు,సరఫరా పై సమాచారం ఇవ్వాలి.**

**- ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ తనిఖీ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**








ఎల్లారెడ్డిపేట/న్యూస్ తెలంగాణ

జర్నలిస్టు శ్రీనివాస్ రాజు ను దూషించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.ఎల్లారెడ్డి పేట పోలీస్ సర్కిల్ పరిధిలో నేరాల సంఖ్య తగ్గిందని,పోలీసుల పనితీరు భేష్ ఎస్పీ తెలిపారు.ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ ను,సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.వివిధ కేసుల్లోపోలీస్ లు స్వాదీనం చేసుకున్న వాహనాలను ఎస్పీ పరిశీలించారు.స్టేషన్ లోని గదులను సేల్స్ ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ కి స్టేషన్ లోని పోలీసులకు నేరాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలను వివరించారు.పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ...మండలములో సీనియర్ ఆంధ్రప్రభ జర్నలిస్టు శ్రీనివాస్ రాజు రాచర్లా బోప్పాపూర్ లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఫ్రెండ్స్ యూత్ క్లబ్ లో రక్షిత మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని వార్త వ్రాయడం,గ్రామ సమస్యల పై నిర్భయంగా వార్త లు వ్రాస్తున్న శ్రీనివాస్ రాజు ను ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు వర్ష కృష్ణ హరి,చింతల ధర్మయ్యలు బెదిరించి, దూసించారని ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలనీ ఎస్ ఐ రమాకాంత్ ను ఆదేశించారు. జర్నలిస్టుల ను దుశించినా,దాడులకు తెగ బడ్డా కేసులు పెడతామని,జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు.మండలంలో గంజాయి విక్రయాలు,రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎస్పీ వెంట సి ఐ బి శ్రీనివాస్,ఎస్ ఐ రమాకాంత్ తో పాటు సిబ్బంది వున్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. ఓరియంటేషన్ ప్రోగ్రాం

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16

స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో ఈ రోజు ఎం.బి.ఏ., ఎం.సి.ఏ ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన మరియు నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కృష్ణ ఆకాంక్షించారు.ఎం.బి.ఏ. విద్య ద్వారా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఉద్బోదించారు. ఈ సంవత్సరం పునం ప్రారంభించిన ఎం.సి.ఏ కోర్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరటం సంతోషదాయకమని, వారికి సాఫ్ట్వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, కోర్సు పూర్తయ్యేలోగా క్యాంపస్ ప్లేస్మెంట్స్ అందించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతున్నామన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. కోర్సులను సంబంధించిన సీనియర్ అధ్యాపకులు ఉన్నారని ఉత్తమ ల్యాబ్ ఫెసిలిటీస్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకుని విద్యార్థులు తమ ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డా? జె. రవీంద్రబాబు, హెచ్ ఒ డి లు డాఎం పి. రామకృష్ణ, డా? కె. అమిత్ బింధాజ్, ఎస్. నాగమణి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఏరులై పారుతున్న..
# మద్యం అమ్మకాలు

### సిండికేట్ గా బెల్ట్ షాపులకు మద్యాన్ని విక్రయిస్తున్న జన్నారం వైన్ షాప్ యజమానులు

న్యూస్ తెలంగాణ ఖానాపూర్

చెన్నారం మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్ యజమాని అందరూ కలిసి ఒకటిగా ఏర్పాటు అయి వారి మద్యం దుకాణాల నుండి నేరుగా అమ్మకాలు జరపకుండా మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న బెల్టు షాపులకు స్వయంగా వారే అటోల ద్వారా మద్యాన్ని తీసుకువెళ్లి బెల్ట్ షాప్ యజమాన్యానికి అప్పజెప్తున్నారనేది ప్రజలు అంటున్నారు. ఈ విధంగా మద్యం దుకాణం యజమాన్యం ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని అంటున్నారు. ఇలా గ్రామాలలో నేరుగా మధ్యన దుకాణాలు ఏర్పాటు చేసి పేద ప్రజల పొట్ట కొట్టి వారి జేబులు నింపుకోవడం సరైనది కాదని ప్రజలు అంటున్నారు.కంప్లైంట్ చేసిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులుగ్రామంలోని పేద ప్రజలు వారి యొక్క జీవితాలను మద్యం కోసమే రోడ్డున పడేస్తున్నారని దీనికి మద్యం అందజేయడం వల్లనేనని అమ్మకాలపై అధికారులు ఎందుకు తనిఖీలు చేయడం లేదని వారికి ఎన్నోసార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోవడంలేదని వారు నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరించడం సరైనది కాదని వారి దృష్టికి వచ్చినప్పుడు వారు స్పందించి దానిపై చర్యలు తీసుకొని అరికట్టవలసిన అధికారంలో ఉండి కూడా వారు స్పందించకుండా ఎందుకు ఉంటున్నారని ఇందులో వారి భాగస్వామ్యం ఎంత అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో



కుటుంబాలు రోడ్డున పడుతున్న ఎందుకు చూస్తూ ఊరుకుంటున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి అధికారులు ఆయా గ్రామాల్లో తనిఖీలు చేసి అక్రమ అమ్మకాలను అరికట్టాలని పేద ప్రజల కుటుంబాలను నిలబెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి,
# 4 ట్రాక్టర్లు పట్టివేత



టేకులపల్లి అక్టోబర్ 16 (న్యూస్ తెలంగాణ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ఆంజనేయపాలెం సమీపంలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న జెసిబి, నాలుగు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... టేకులపల్లి మండలం లోని ఆంజనేయపాలెం సమీపంలో అనుమతి లేకుండా జెసిబి నాలుగు ట్రాక్టర్లు మట్టిని తోడుతున్నారు. అక్రమంగా మట్టిని ఎవరైనా రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. టేకులపల్లి ఆర్ఐ 1 రత్తయ్య టేకులపల్లి పోలీసులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మురళి నాయక్,జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి లను



## సన్మానించినకొండా దంపతులు

కేసముద్రం,అక్టోబర్ 16, న్యూస్ తెలంగాణ: దన్నసరి గ్రామంలో పర్యటించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్,జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి లను గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా రుద్రమదేవి-సురేష్ దంపతులు శాలువాతో సన్మానించి మహబూబాద్ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతున్న ప్రజా నాయకుడు డాక్టర్ మురళి నాయక్ ని కొనియాడారు.ఏక్కడ సమస్య వస్తే అక్కడ ఆ సమస్య పరిష్కారమే మురళి నాయక్ ద్వేయమని, కార్యకర్తకు కష్ట కాలంలో, ఆపదలో, నేనున్నానని ధైర్యం చెప్పి నడిపించేవారని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నారని కొండ సురేష్ అన్నారు.

## కాసాలలో వైభవంగా దుర్గమ్మ,
# ఊరడమ్మ విగ్రహాల ప్రతిష్ట ...





### -ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి...
### రంగంపేట -పీఠాధిపతులు మాధవానంద స్వామి....
### -అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు..
### -ప్రశాంతత అనుకున్న లక్ష్యాలు నెరవేరాలంటే దైవచింతన అలవర్చుకోవాలి...
### -నేను అనే భావన వీడితే విజయం సిద్ధిస్తుంది..

న్యూస్ తెలంగాణ హత్నూర ప్రతినిధి...

హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి ఊరడమ్మ అమ్మవార్ల ప్రతిష్ట మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. రంగంపేట పీఠాధిపతులు మాధవానంద స్వామి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. నేను అనే భావన వీడితేనే విజయం సిద్ధిస్తుందన్నారు. దుర్గామాత ఆలయ నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆలయ పూజారి హరిప్రసాద్, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో చివరి రోజు ఏకాదశర్క యోగ శుభ ముహూర్తమున యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హెూమాలు,దృగ్బలి, పూర్ణాహుతి,మహదాశిర్వాచనం, తీర్థ ప్రసాద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ నిర్మాణానికి తోడ్పాటు అందించిన వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం





సిరికొండ ప్రతినిధి అక్టోబర్ 16

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం సిరికొండ మండలంలోని వర్జన్ తండా గ్రామంలో పోలీస్ కళాబృందం. చేత సమాజంలో జరిగే మూఢనమ్మకాలపై. సైబర్ క్రైమ్ , మంత్రాలు , ట్రాఫిక్ , గంజాయి మత్తు పదార్థాల , హెల్మెట్ ధరించడం వల్ల గురించి ప్రజలకు పోలీస్ కళాబృందం చేత పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత తమ కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వ్యసనాలకు దూరంగా ఉండాలని కంప్యూటర్ యుగంలో మంత్రాలను నమ్మవద్దని ప్రతి ఒక్కరు హెల్మెట్లు తప్పకుండా ధరించాలని , బయటకు వెళ్ళేటప్పుడు తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని ప్రజలకు సూచించారు.

## అంగట్లో సెల్ ఫోన్ దొంగలు...
# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రజలు

సిరికొండ ప్రతినిధి అక్టోబర్ 16 (న్యూస్ తెలంగాణ) సిరికొండ మండల కేంద్రంలో గల ప్రతి మంగళవారం అంగట్లో సెల్ ఫోన్ దొంగలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలుమార్లు సూచనలు చేసిన పోలీసులు, ప్రజల నిర్లక్ష్యంతోనే విలువైన సెల్ ఫోన్లు పోగొట్టుకుంటున్నరు, ప్రజలు తమ సెల్ ఫోను తమ షర్టు జేబులో కనపడే విధంగా పెట్టుకొని అంగడిలోకి కూరగాయలు ఇతర వస్తువులను ఖరీదు చేసేందుకుఅంగట్లో హడావిడిగా కొనే ప్రయత్నంలో ఉంటారు, సెల్ఫోన్ చోరీలకు పాల్పడేవారు వీరిని ఒక కంట కనిపెడుతూ వారిని వెంబడిస్తూ ఉంటారు సమయం రాగానే క్షణాలలో ఫోన్లను కొట్టేసి నిమిషాలలో స్విచ్ ఆఫ్ చేసేసి అక్కడినుండి చెక్కేస్తున్నారు , ఫోన్ పోగొట్టుకున్న బాధితులు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తున్నారు, ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ కు చేరుకునే బాధలు ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ సెల్ ఫోనులను జాగ్రత్తగా ఉంచుకుంటే పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కే అవసరం లేదు ప్రజలు వ్యవహరిస్తున్న చిన్న నిర్లక్ష్యంతో విలువైన సమాచారంతో కూడిన సెల్ఫోన్లను పోగొట్టుకోవడం ఎంతో బాధాకర విషయం ఇప్పటికైనా ప్రజలు అంగడికి వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి



తమకు సంబంధించిన వస్తువులను కాపాడుకోవాలని ప్రజలు తగిన జాగ్రత్తలు జాగ్రత్తలు వహించాలని, పోలీసులు కూడా అంగడిపై ఒక కన్నేసి ఉంచాలని, పలువురు అంటున్నారు.

# ఎల్లారెడ్డిపేట గిద్ద చెరువు మత్తడిలోనే చెత్తాచెదారం

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్నరైతులు**

**- పట్టించుకోని అధికారులు**





**ఎల్లారెడ్డిపేట/న్యూస్ తెలంగాణ** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువు మత్తడి వద్ద చెత్తాచెదారం పోయడంతో పంట పొలాలను సాగు చేసుకుంటున్నా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత 15 రోజుల క్రితం రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో వార్త ప్రచురం అయింది వెంటనే స్పందించిన అధికారులు నామమాత్రంగా చెత్తాచెదారాన్ని తొలగించి చేసాము అని ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టారు. 15 రోజులు గడవక ముందే మళ్లీ యధావిధిగా అదే స్థానంలో గ్రామంలోని వ్యర్థాలు అన్నిటిని మత్తడి వద్ద పోయడంతో పంట పొలాలకు వెళ్తున్న రైతులు దుర్గంతంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు ఓ పోచోట ఉంటే వ్యర్థాలు అన్ని మరోచోట కూర్చున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తమ పంట పొలాలకు ప్రధాన రహదారి గిద్ద చెరువు కట్టపై నుండే వెళ్తామని మత్తడి వద్దకు వెళ్లగానే దుర్గంధంతో శ్వాసకోస వ్యాధులు వ్యాపిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కి , ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని త్వరలోనే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఇస్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి. వక్తల డిమాండ్

**- ఖమ్మంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం,**

**- ఖమ్మం కేంద్రంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం.**

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని, విద్యా రంగంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఆర్జెసి కృష్ణ లు లు డిమాండ్ చేశారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ బకాయిలు 2500 కోట్ల రూపాయలు, రియంబర్స్మెంట్ 4000కోట్లకు పైగా బకాయిలు విడుదల చేయకుండా జప్యం చేస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల పట్ల ప్రభుత్వ అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంటే ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలోని ఎక్కువమంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మూడు రోజుల నుండి నిరవధిక బంద్ చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరతనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం కలువపోవడం వల్ల విద్యా శాఖలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. విద్యాశాఖకు ప్రత్యేకమంత్రిని వెంటనే కేటాయించాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సిఎం దృష్టి పెట్టడంలేదని విద్యా రంగం సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు మూడు రోజుల నుండి కళాశాలలు బంద్ ఉండటంతో ఇంటి వద్దే ఉండే పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చించకుండా మౌనంగా ఉండటం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం విదర్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని కారణంగా నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వారు విద్యారంగం







పట్ల అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ 18న పెద్ద ఎత్తున ఛలో కలెక్టరేట్, దశల వారిగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఖమ్మం జిల్లా వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నాయకులు కోట అప్పిరెడ్డి, మోహన్ రెడ్డి, కిరణ్ శౌరి, నవీన్, బొమ్మ సత్య ప్రసాద్, డేర్ కిరణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ లు ప్రసంగించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు టి లక్ష్మణ్, ప్రవీణ్ ,సుధాకర్, రాజు, సాయి, మన్సూర్, చంద్రశేఖర్ , పృథ్వి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పకీర్ సాహెబ్ కు ఘన నివాళి అర్పించిన దూదేకుల సంఘ నాయకులు - అనాధ వృద్దులకు అన్నదానం ఏర్పాటు





**ఖమ్మం ప్రతినిధి / న్యూస్ తెలంగాణ :**– తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా సంఘం వ్యవస్థాపకులు షేక్ పకీర్ సాహెబ్ ఆరో వర్ధంతి సందర్భంగా ఖమ్మం స్థానిక పాండురంగాపురంలోని వృద్ధుల అనాధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ అధ్యక్షత వహించారు. మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మౌలాలి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్దావలి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఉద్దండు, జిల్లా కమిటీ సభ్యులు అన్వర్ పాషా రియల్ ఎస్టేట్, కారేపల్లి మండల నాయకులు షేక్ రఫీ, ఖమ్మం నగర నాయకులు షేక్ సిద్ద సాహెబ్, పాల్గొన్నారు అనంతరం జరిగిన సమావేశంలో నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు షేక్ మౌలాలిని జిల్లా ఉపాధ్యక్షులుగా, చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు షేక్ సిద్దావలిని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామీణ వైద్యులు షేక్ రఫీ ను జిల్లా సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఖీమ్యా నాయక్

**- ఏ గ్రేడ్ ధాన్యానికి 2,320/- కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300/-ధర ప్రభుత్వం నిర్ణయం.**

**- ధాన్యం కొనుగోలు సెంటర్ లో నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.**

**- ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**





**రాజన్న సిరిసిల్ల //న్యూస్ తెలంగాణ** రైతులు నాణ్యమైన, ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వరి కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. బుదవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం, అవునూరు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ.... రైతులు పండించిన పంటను కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా వ్యాప్తంగా 258 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ (ఫాక్ ) నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, 17 శాతం కన్న తక్కువ తేమ ఉండేలా చూసుకోవాలని తాలు, రాళ్ళు, మట్టి గుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి రూపాయలు2320/- కామన్ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2300/- రూపాయలు ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు.రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు లో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారి పై తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ ,సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, రజిత, తాసిల్దార్ సురేష్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , సెంటర్ నిర్వాహకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీ జె పీ సభ్యత్వం తీసుకున్నబీ ఆర్ ఎస్ నేత అబ్దుల్ రహీమ్

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) అక్టోబరు 16**

బీ జె పీ లో సభ్యత్వం తీసుకున్న బీ ఆర్ ఎస్ నేత :- ఖమ్మం 56వ డివిజన్ బీ ఆర్ ఎస్ నాయకుడు అబ్దుల్ రహీం, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన నచ్చి ఈరోజు భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్( 53వ డివిజన్ ) నేతృత్వంలో సభ్యత జిల్లా ఇన్చార్జి ఎడ్ల అశోక్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్రాథోడ్ సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎండి ఇర్ఫాన్, జానీ,, రాజు, సీతయ్య ఉన్నారు,

